క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కడ్తాల్: ఆమనగల్లు పట్టణానికి చెందిన ముక్కిరి పర్వాతాలుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో రూ.23 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు నేనావత్ పత్యానాయక్ బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. నాయకులు నిరంజన్‌గౌడ్, రఘు, రామకృష్ణ, రాములుయాదవ్, బాలస్వామి, మల్లేశ్‌నాయక్, వెంకటేశ్, రమేశ్‌నాయక్ ఉన్నారు.

కళలను బతికించుకుందాం

మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి: అంతరించిపోతున్న కళలను బతికించుకుందామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌లో యాదవుల ఆధ్వర్యంలో బీరప్పస్వామి చరిత్ర స్టేజి నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీనివాస్‌యాదవ్‌ను మండలంలోని వెల్జాల్‌లో బుధవారం రాత్రి కలిసి స్టేజి నాటకానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరగా ఆయన రూ. 5,000 కళాకారులకు అందజేశారు. కార్యక్రమంలో గౌతురెడ్డి విజయ్‌కుమార్ రెడ్డి, బాలకుమార్‌గౌడ్, శేఖర్, శ్రీశైలం, శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించండి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యాదయ్య

తుర్కయంజాల్: పేదలందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య అన్నారు. తుర్కయంజాల్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ సీపీఐ నేతలతో కలిసి గురువారం ధర్నా నిర్వహించారు. ఇళ్ల స్థలాలను మంజూరు చేయకపోతే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తామన్నారు. అనంతరం ఆర్డీఓ వెంకటాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గువ్వల రాజు, పిల్లి కృష్ణ, దుబ్బ యాదయ్య, జనార్దన్, శ్రీను, విజయ, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ స్రవంతి

ఇబ్రహీంపట్నం: రంజాన్ పండుగ రోజున నమాజ్ చేసేందుకు ఇబ్రహీంపట్నంలోని ఈద్గాను సిద్ధం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ యూసుఫ్.. స్థానిక చెరువు కట్ట కింద ఉన్న ఈద్గాను గురువారం సందర్శించారు. ఈద్గా పరిసరాల్లోని పిచ్చి మొక్కలను, చెత్తచెదారం లేకుండా క్లీన్ చేయించారు. ఈద్గా వద్ద మంచినీటి వసతి కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాగా నెలవంక దర్శనం ఇచ్చిన మరుసటి రోజు రంజాన్ పండుగను జరుపుకుంటారు.

వైద్యశిబిరానికి స్పందన

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్‌లో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్, హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని సర్పంచ్ రమేష్‌యాదవ్ అన్నారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 225మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల రమేష్‌యాదవ్, ఎంపీటీసీ సునీత, దర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, అంజయ్య, రవి, భీమయ్య, రవి, రాములు, శేఖర్, బుచ్చిబాబు, వైద్యులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసుల దాడి

తొమ్మిదిమంది జూదరుల అరెస్టు

ఇబ్రహీంపట్నం రూరల్: పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు దాడిచేసి 9 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆదిబట్ల ఎస్ఐ కృష్ణయ్య కథనం ప్రకారం.. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ సమీపంలోని ఎంఎం కుంట సమీపంలో నిర్మానుష్య ప్రాంతంలో గురువారం కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఎల్బీనగర్ ఎస్ఓటీ, ఆదిబట్ల పోలీసులు సంయుక్తంగా పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈదాడిలో 9మంది జూదరులు.. ఎన్.నరేష్, నవీన్, యాదయ్య, శివ, రాముగౌడ్, మధుసూదన్‌రావు, శక్తి రాణా, ఛత్రపతి, అవినాష్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద రూ.3,78,850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ ఈఓగా మురళీకృష్ణ

పహాడీషరీఫ్: మామిడిపల్లిలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన ఈఓగా మురళీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఈవోగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి స్థానంలో మురళీకృష్ణ కొనసాగనున్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. దినదినాభివృద్ధి చెందుతున్న ప్రాచీనమైన బాలాజీ ఆలయానికి విచ్చేసే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటానన్నారు. నూతన పాలక మండలి ఏర్పడిన తర్వాత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

క్వారీ.. ప్రాణాలు హరీ

- మృత్యు నిలయంగా బోరబండ క్వారీ
- నేటికి 20 మందికి పైగా మృత్యువాత
- ఫెన్సింగ్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు



కొంగరకలాన్‌లోని బోరబండ క్వారీ

ఇబ్రహీంపట్నం రూరల్: ఆ క్వారీ మృత్యు నిలయంగా మారింది. సరదాగా ఈత కొడదామని వస్తే ప్రాణాలు నీటిలో కలిసిపోతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ కొత్త కలెక్టరేట్ కార్యాలయం వెనుక ఉన్నటువంటి బోరబండ క్వారీ అంటే తెలియనివారు ఉండరు. 2006వ సంవత్సరంలో ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేసేటప్పుడు ఇక్కడి నుంచే మట్టిని తవ్వ తరలించేవారు. ఈ తవ్వకాలతో ఈ ప్రాంతంలో 50 అడుగుల మేర పెద్ద గోతి ఏర్పడింది. ఆ గోతిలో వర్షాకాలం, ఎండాకాలం, చలికాలం అని తేడా లేకుండా నిత్యం పుష్కలంగా నీరు ఉంటుంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలవారు, నగరం నుంచి యువకులు సరదాగా ఈత కోసం వస్తుంటారు.

20 మందిని బలిగొన్న క్వారీ..

2006 నుంచి నేటి వరకు బోరబండ క్వారీలో పడి 20 మందికి పైగా యువకులు మృతి చెందారు. వారం రోజుల క్రితం ఉప్పుగూడ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి నీటిలో పడి మరణించాడు. ఇలా నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు సరదాగా ఈతకోసం క్వారీకి వచ్చి మృత్యువాత పడ్డారు. అయినప్పటికీ అధికారులు ఇక్కడ జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ బోరబండ క్వారీ చుట్టూ ఫెన్సింగ్ వేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అయితే నేటికి అధికారులు ఆదిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

మృతదేహాలు లభించడం కష్టమే..

క్వారీలో పడితే ప్రాణాలు గోవిందా అన్నట్లుగా ఉంది. క్వారీలో నీరు స్వచ్ఛంగా ఉంటాయి. అందులో రాళ్లు మాత్రం చాకులకంటే పదునుగా ఉంటాయి. ఈత కొడుతూ పొరపాటున రాళ్ల మధ్యలో ఇరుక్కపోతే రెండు మూడు రోజుల వరకు మృతదేహాలు లభించడం లేదు. మృతదేహాలు నీటిలోని పలుచని రాళ్లలో చిక్కుకొని పైకి తేలడం లేదు. అధికారులు చొరవ తీసుకొని క్వారీ చుట్టూ ప్రహరీ లేదా ఫెన్సింగ్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



బోరబండ క్వారీలో ఈత కొట్టేందుకు చాలామంది వస్తున్నారు. ఈత రాని వారు లోతు తక్కువగా ఉందని లోపలికి దిగుతున్నారు. లోపడ క్వారీలోని పలుచని రాళ్లమధ్యలో ఇరుక్కొని మరణిస్తున్నారు. ఇక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టడంతో పాటు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పోలీసు బందోబస్తు కూడా పెట్టాలి.

– మహేందర్, కొంగరకలాన్

రక్షణ చర్యలు చేపడతాం



బోరబండ క్వారీ వద్దకు యువత మద్యం తాగడంతో పాటు ఈత సరదా కోసం వస్తున్నారు. ముఖ్యంగా మెజార్టీ మరణాల్లో మద్యం సేవించి ఈత కొడుతూ చనిపోయినవారే ఉన్నారు. గతంలో పెట్రోలింగ్ వాహనం తిప్పేవాళ్లం. మళ్లీ పోలీసులను పెట్టి అక్కడ ఎవ్వరినీ వెళ్లకుండా చూస్తాం. ఫెన్సింగ్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

– రవికుమార్, సీఐ, ఆదిబట్ల

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్



ర్యాలీలో అభివాదం చేస్తున్న రవికాంత్‌గౌడ్, నాయకులు

కడ్తాల్: కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశాయని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ అన్నారు. 'హాత్ సే హాత్ జోడో' యాత్రలో భాగంగా గురువారం కడ్తాల మండల కేంద్రం నుంచి ఆమనగల్లు మండల కేంద్రం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీని జెండాను ఆవిష్కరించారు. అనంతరం రవికాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సామన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రం ప్రభుత్వం ఎన్నికలపుడు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజా హామీలను విస్మరించిందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్‌అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మహేశ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, నాయకులు అజీమ్, రాజేశ్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

'కంటివెలుగు'తో పేదలకు మేలు

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



కడ్తాల్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, గ్రామ ఉపసర్పంచ్ ఎల్లాగౌడ్‌తో కలిసి జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య, వైద్యులు తిరుపతి రెడ్డి, సంపూర్ణదేవి, వార్డు సభ్యులు మల్లమ్మ, ఈదమయ్య, జయమ్మ, శేఖర్, జంగయ్య, వెంకటయ్య, సాయిలు, నర్సింహ, భూమయ్య పాల్గొన్నారు.

దొడ్లపహాడ్‌లో..

కడ్తాల్: మాడ్గుల్ మండలం దొడ్లపహాడ్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని మాడ్గుల్ ఎంపీపీ పద్మారెడ్డి గురువారం ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ విజయ, వైద్యులు, గ్రామస్తులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారానికి చెందిన మంద లక్ష్మమ్మ (63) అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందింది. ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ వరలక్ష్మీ, రామాంజనేయులు మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.9000 అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రమేష్‌నాయక్, నాయకులు.. రాములు, శ్రీశైలం, యాదగిరి, పాండు, సోమ్లా, శివాచారి, జానీపాషా, మల్లయ్య, పాపయ్య, కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన తోటపల్లి లక్ష్మీనారాయణ గౌడ్ (61) గురువారం మృతి చెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, పెంటయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు. చంద్రధనలో కావలి జంగయ్య (57) గురువారం మృతి చెందాడు. ఉప్పల ట్రస్టు సభ్యులు, ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్ బాధిత కుటుంబానికి రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీను, రాములు,కుమార్, గిరి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సహకారం సంఘం సభ్యుడి కుటుంబానికి..

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, తారమతిపేట గ్రామానికి చెందిన కుతాడి క్రిష్ణ ఫిబ్రవరి 25న మృతిచెందాడు. సహకార సంఘం తరపున మృతుడి కుటుంబ సభ్యులకు అందించే రూ.25 ఆర్థికసహాయాన్ని గురువారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి.. మృతుడి భార్య ఎల్లమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కందాడి మహిపాల్‌రెడ్డి, చేగూరి భరత్‌కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణగౌడ్ కుటుంబానికి..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన తోట లక్ష్మీనారాయణగౌడ్ (61) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు సభ్యులచే రూ.3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా ఉపసర్పంచ్ అజీజ్ రూ.2000, ఎంపీటీసీ అంబాజీ రూ.1000, రిటైర్డ్ టీచర్ సత్యనారాయణ రూ.1,000 బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణయ్యగౌడ్, రాజు, లింగంయాదవ్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- ముమ్మరంగా ఇఫ్తార్ విందులు
- పలు చోట్ల రంజాన్ తోఫాలు, కిట్ల పంపిణీ



కడ్తాల్: రంజాన్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



మంచాల: ఇఫ్తార్ విందులో ప్రజాప్రతినిధులు, మైనార్టీ నేతలు

తలకొండపల్లి: ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు అని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మండల కేంద్రంలోని మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వరప్రసాద్‌రెడ్డిని మైనార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రవూఫ్, ఎండీ.అజీమ్, సిరాజ్, పాషా, గౌస్, అన్వర్, మక్బూల్, సలీం, ఖాజాపాషా, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో దావత్–ఏ–ఇఫ్తార్..

కడ్తాల్: మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో దావత్–ఏ–ఇఫ్తార్ విందు కార్యక్రమంతో పాటు ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ముస్లింలకు ఇస్తామన్న 12 శాతం రిజర్వేషన్ హామీ ఎమైందని మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా ఎమ్మెల్యేను నిలదీశారు. సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జహంగీర్‌బాబా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు జహంగీర్‌బాబాను అక్కడి నుంచి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తున్నా పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఎట్టిపరిస్థితుల్లో 12 శాతం రిజర్వేషన్ సాధించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీకృష్ణ, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు బంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, జానీబాయ్, మజీద్ కమిటీ అధ్యక్షుడు రవూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, నాయకులు ఉన్నారు.

ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆమనగల్లు పట్టణంలోని కల్యాణి గార్డెన్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, మజీద్ అధ్యక్షుడు ఖాదర్‌ఖాద్రీ, టైలర్ బాబా, మౌలానా అబ్దుల్ కరీం, సయ్యద్ ఖలీల్, ఖాదర్, ఖలీల్, జహంగీర్, చాంద్, అల్తాఫ్, చాంద్ పాషా, ఖుద్దుస్, అజీమ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

మంచాలలో ఇఫ్తార్ విందు...

మంచాల: మంచాల మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ప్రభుత్వ సహకారంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంచాల తహసీల్దార్ అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు చీరాల రమేష్, సర్పంచ్ జగన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాష, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారెడ్డి, ఆర్ఐలు శ్వేత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ ఫౌండేషన్' తోఫాల పంపిణీ



ఇబ్రహీంపట్నం: రంజాన్ తోఫా అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కానుకల(నిత్యావసరాల కిట్)ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ నియోజకవర్గంలోని ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. కాగా బాస్మతి రైస్, చక్కెర, నెయ్యి, ఖర్జూర, సేమియా, మంచినూనె తదితర తిను పదార్థాలు కిట్‌లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు.. థాయిర్, లతీఫ్, మియాబాయ్, రాజశేఖర్‌రెడ్డి, ఫైజర్, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మంచాల: రంజాన్ పండుగను పురస్కరించుకొని వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచాల మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులకు గురువారం రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. మంచాల మండలంలోని పలు గ్రామాల్లో 600 మందికి రంజాన్ కానుకలుగా జానిమాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, జగన్‌రెడ్డి, అనిత, బాలరాజ్, హరిప్రసాద్, ఉప సర్పంచ్ పొండాల జంగయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, వీఆర్‌వన్ ఫౌండేషన్ సభ్యుడు ఆశ్వల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛంద' సేవలు అభినందనీయం




వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సీఐ ఉపేందర్

సీఐ జాల ఉపేందర్

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు సీఐ జాల ఉపేందర్ అన్నారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని గ్లోబల్ ఫ్రెడ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ.. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. పాఠశాల డైరెక్టర్ విద్యాకృష్ణదాసరి, చైర్మన్ లలిత కృష్ణదాసరి, ప్రిన్సిపాల్ అష్రఫ్, సిబ్బంది శిరీష, రేష్మ, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తా

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



మాట్లాడుతున్న ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఎంపీపీ, జెడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఈనెల 28 లోగా తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేపడతామని తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్త, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ మధుసూధనాచారి, మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు ఉన్నారు.

మేడే ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి

సీఐటీయూ మండల కన్వీనర్ పెంటయ్య

మీర్‌పేట: మేడే ఉత్సవాల్లో కార్మికులంతా భాగస్వాములు కావాలని సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ పెంటయ్య పిలుపునిచ్చారు. గురువారం మీర్‌పేట పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికులతో మేడే ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ.. మేడే ఉత్సవాలను అన్ని కూడళ్లలో, వాడవాడలా ఘనంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్మిక సంఘాలు పాల్గొని వేడుకలనువిజయవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

విశ్రాంత ఐఏఎస్ అధికారి మురళి

హస్తినాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులుకరువై విద్యార్థులు అరిగోస పడుతున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఎస్‌డీఎఫ్ కన్వీనర్ ఆకునూరి మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ డెమోక్రాటిక్ ఫోరం సభ్యులు కో కన్వీనర్లుప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పృథ్వీరాజ్‌లతో కలిసి ఆయన గురువారం సరూర్‌నగర్ మండలంలోని భూపేష్‌గుప్తానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మన బడి పథకానికి సున్నా మార్కులు వేయాలన్నారు. పాఠశాల ప్రహరీ కూలిపోవడం, గోడకు ఫెన్సింగ్ లేకపోవడంతో పాఠశాల అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు. మద్యం, గంజాయి సేవిస్తూ తరగతి గదుల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారన్నారు. మన ఊరు.. మన బడి పథకం కింద రూ.14 లక్షలు మంజూరైనా ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యపై పాలకులకు చిత్తశుద్ధి లేదని, సీఎం కేసీఆర్‌కు తన మనుమడి పాఠశాల ఓక్రిడ్జ్ స్కూల్‌ను చూసినప్పుడైన ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపర్చాలని మురళి అన్నారు.

రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి



తలకొండపల్లిలో నిరసన ర్యాలీ తీస్తున్న వీఓఏలు, సీఐటీయూ నాయకులు

కొనసాగుతున్న వీఓఏల నిరసన

తలకొండపల్లి: సమస్యల సాధనకై వీఓఏలు చేపట్టిన సమ్మె గురువారానికి 4వ రోజుకు చేరుకుంది. తలకొండపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు నిరసన తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని, ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని, రూ.10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శశికళ, ఉపాధ్యక్షుడు అరుణ, నర్సింహ, కోశాధికారి కల్పన, కృష్ణారెడ్డి, రాణి, మానస, యాదమ్మ, స్వప్న, శివలీల, మాధవి, అంజమ్మ పాల్గొన్నారు.


ఉద్యోగ భద్రత కల్పించండి

కడ్తాల్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని మాడ్గుల మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె గురువారానికి 4వ రోజుకు చేరుకుంది. వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ.. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, నరేందర్, శ్రీను, రాజు, లక్ష్మయ్య, పుష్ప, యాదగిరి, నర్మద, మంగ,శశికళ, పాపయ్య, లింగయ్య ఉన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి..

వీఓఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కడ్తాల మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె గురువారానికి 3వ రోజుకు చేరుకుంది. సమ్మెకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, హీరాసింగ్, మహేశ్, సర్పంచ్ రాములునాయక్ సంఘీభావం తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు జానకిరాములు, కార్యదర్శి వనిత, కోశాధికారి జంగయ్య, సభ్యులు కవిత తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా అశోక్‌రెడ్డి



నియామకపత్రం అందుకుంటున్న అశోక్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ కమిటీ అధ్యక్షుడిగా పెద్దఅంబర్‌పేట గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గురువారం నియామక పత్రం అందుకున్నారు. తనపై విశ్వాసంతో పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, జయశ్రీ రాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.